## క్లుప్తంగా

### ఎన్నికల పారదర్శకతకు సహకరించాలి


మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

ఆలేరురూరల్: ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కోరారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఆలేరు నియోజకవర్గ రాజకీయ పార్టీల నాయకుల సమవేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏసీపీ శివరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, పుట్ట మల్లేషం, దయ్యాల సంపత్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుక్కాపురం, బండసోమారం గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు ప్రారంభించారు. అదేవిధంగా బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బూరు బీరు మల్లయ్య, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### బిల్లులు వెంటనే చెల్లించాలి


బ్లాక్ మాస్కులు ధరించి మౌన దీక్ష చేస్తున్న కార్మికులు

భువనగిరిటౌన్: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారం 15వ రోజుకు చేరింది. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట కార్మికులు బ్లాక్ మాస్కులు ధరించి మౌన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షుడు కృష్ణ, మణెమ్మ, లక్ష్మి, సంధ్య, నిర్మల, శ్యామ్, వాణి, సప్న, అనురాధ, అండాలు, కృష్ణవేణి, రాజమ్మ పాల్గొన్నారు.

### పథకాలు అందించాలి

బొమ్మలరామారం: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రూ.లక్ష రుణమాఫీ చేయాలని, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకానికి ఎంపిక చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, వడ్లకొండ భారతమ్మ, మైసయ్య, మల్లేష్, విఠల్ నాయక్, పొట్ట భిక్షపతి, పల్లపు రామకృష్ణ, అరుణ, జ్యోతి, సయమ్మ, గౌతమి, శంకరమ్మ పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

ఆలేరురూరల్: భువనగిరిలో ఈనెల 3న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల ఖోఖో విభాగం ఎంపిక పోటీల్లో శారాజీపేట ఉన్నత పాఠశాల విద్యార్థి స్పందన రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా బుధవారం సర్పంచ్ బండ పద్మ, విద్యాకమిటీ చైర్మన్ అడెపు రాంనర్సయ్య ప్రధానోపాధ్యాయులు జ్యోతి విద్యార్థిని అభినందించారు.

### బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

రామన్నపేట: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి కోరారు. బుధవారం రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బందెల రాములు, మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు బండ దామోదర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### ముదిరాజ్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్: ఈ నెల 8న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పిట్టల అశోక్ ముదిరాజ్ కోరారు. బుధవారం భువనగిరి రహదారి బంగ్లాలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పల్లెపాటి సత్యనారాయణ, కుక్కదువు సోమయ్య, ఎనబోయిన జహంగీర్, బీసుకుంట్ల సత్యనారాయణ, ఉడుత భాస్కర్, దాసమోని వెంకటేష్, రమేష్, నగేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సాయానికి రూ.90లక్షలు

- రెండు నియోజకవర్గాలకు అరకొర నిధులు మాత్రమే విడుదల
- మిగతా నిధులు కూడా విడుదలయ్యాక అందిస్తామంటున్న అధికారులు
- ఎన్నికల కోడ్ వస్తే నిలిచిపోనున్న పంపిణీ ప్రక్రియ



భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద మైనార్టీలకు ఆర్థిక చేయూతనిచే రూ.లక్ష ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈమేరకు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆయా మండలాల్లో లబ్ధిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వివిధ దశల్లో పరిశీలన అనంతరం 1,777 మంది లబ్ధిదారులు అర్హులుగా గుర్తించారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో మొదటి విడతలో 120 మందికి పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించి రూ.2.40 లక్షల నిధులు మంజూరు చేయాల్సి ఉంది. అయితే నియోజకవర్గానికి రూ.45 లక్షలు చొప్పున రెండు నియోజకవర్గాలకు కలిపి మొత్తం రూ.90లక్షలు మాత్రమే వచ్చాయి. దీంతో అధికారులు ఎవరికి ఇవ్వాలనే సందిగ్ధంలో పడ్డారు. మైనార్టీ శాఖ అధికారులు పంపిణీకి ఎలాంటి ఏర్పాటు చేయలేదని, మిగతా నిధులు కూడా విడుదల చేస్తే రూ.లక్ష సాయం అందిస్తామని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

**వివాదాలు తలెత్తే అవకాశం ఉండడంతో..**

చాలా మంది మైనార్టీ నిరుద్యోగులు రూ.లక్ష ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. పూర్తి స్థాయిలో నిధులు విడుదల కాకపోవడం, వచ్చిన నిధులు నియోజకవర్గానికి 45 మందికే పంపిణీ చేస్తే వివాదాలు తలెత్తే అవకాశం ఉందని మైనార్టీ శాఖ అధికారులు భావిస్తున్నారు. పూర్తి స్థాయిలో నిధులు వచ్చే వరకూ ఈ నిధులు పంపిణీ చేయకుండా నిలిపివేయాలని అధికారులు భావిస్తుండడంతో ఎన్నికల కోడ్ వస్తే ప్రభుత్వం మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సాయం లేనట్లే అవుతుందని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వం యువకులను మరోసారి మోసం చేస్తుంది**

ముస్లిం మైనార్టీ యువకులను రూ.లక్ష ఆర్థిక సాయం పేరిట మోసం చేసేందుకు ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ లోన్లు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇవ్వడం లేదు. నూతనంగా తీసుకువచ్చిన రూ.లక్ష సాయానికి కూడా సరిపోను నిధులు కేటాయించకపోవడం చాలా దారుణం. జిల్లాలో అర్హులైన 1,777 మందికి సాయం అందించాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

– అవైస్‌చిస్తీ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు

# చేసిన అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


దేశ్‌ముఖిలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి: అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖిలో రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 ఎంవీఏ సబ్‌స్టేషన్, సాయినగర్‌లో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పెద్దరావులపల్లి, కప్రాయిపల్లి, జగత్‌పల్లి, పిలాయిపల్లి, దేశ్‌ముఖి గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, కమ్యూనిటీ భవనాలను ప్రారంభించారు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**పథకాల అమలులో తెలంగాణ నంబర్‌వన్**

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి పట్టణకేంద్రంలో చేనేత డైహౌజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 130 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ధ్రువీకరణ పత్రాలతో పాటు ఏడుగురికి కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**బతుకమ్మ చీరల పంపిణీ..**

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, స్థానిక ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌లు బుధవారం భూదాన్‌పోచంపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా 470 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి ధ్రువీకరణ పత్రాలు, 16 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలశంకర్, తహసీల్దార్ వీరాబాయి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు.

# హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


ఎల్లగిరిలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్: ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ఖైతాపురం, ఎల్లగిరి, ధర్మోజిగూడెం, తాళ్లసింగారం గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్, సింగిల్ విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి, సర్పంచ్‌లు రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, చిన్నం లావణ్యమల్లేష్, గుడ్డేటి యాదయ్య, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కొత్త పర్వతాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**గిరిజనుల గోడు తీర్చిన ఘనత కేసీఆర్‌దే**

సంస్థాన్ నారాయణపురం: సీఎం కేసీఆర్‌కే గిరిజనుల గోడు తీర్చారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురంలో గిరిజన గురుకుల పాఠశాల భవనం ప్రారంభించారు. బతకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. స్వర్ణకార భవనానికి శంకుస్థాపన చేశారు. సర్వేల్‌కు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామం వినాయకనగర్‌కాలనీలో జరుగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి నవీన్‌రెడ్డి పరిశీలించారు. వారి వెంట కానుగు ప్రవీణ్, యాట రమేష్, బీమనపల్లి భిక్షం, పెద్దిరెడ్డి గోపాల్, వెంకటేశం, నర్సింహ్మ, మల్లేశం, శివశంకర్, భాస్కర్, సైదులు, రామచంద్రం తదితరులున్నారు.


పనులు పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి


బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం రాజాపేట మండలం పుట్టగూడేనికి చెందిన మూడావత్ సీతారాం నాయక్, నరేష్ నాయక్, తుర్కపల్లి మండలం కొండాపూర్‌కు చెందిన తూటి సత్తయ్య, భిక్షపతి, బర్ల పోశయ్య, గుండాల మండలం జెర్రిపోతుల యాదగిరి, కొమ్మగ్ల అరుణ్‌కుమార్, జెర్రిపోతుల మధులతో పాటు పలువురు ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను మూడవ సారి గెలిపించేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సంగి బాలకృష్ణ, గోపాల్‌దాస్ వెంకన్న, గుంటి మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సందిల్ల భాస్కర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఎర్ర జశ్వంత్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ భిక్షపతి, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, ఎంఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


సమ్మెలో పాల్గొన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

భువనగిరి: గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగులు ఒక రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులకు సరైన వేతనాలను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, వెంకటయ్య, లక్ష్మీనర్సయ్య, బాల నర్సయ్య, సత్తిరెడ్డి, దేవేందర్, సునీత, సుకన్య, లింగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: తమను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు మోత్కూరు సబ్ పోస్టు కార్యాలయం ఎదుట తపాలా సిబ్బంది ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు ఎండీ మౌలానా, సిబ్బంది మౌనమి, మహేశ్వరి, కిష్టయ్య, మధు స్వామి, నర్సయ్య, వెంకటాచారి, రాంరెడ్డి, జమాలుద్దీన్, రామచంద్రయ్య, దుర్గాప్రసాద్, తరుణ్, మురళి, ఎల్లస్వామి, నవీన్ తదితరులున్నారు.

**సమ్మెకు ఎమ్మెల్యే మద్దతు**

సంస్థాన్ నారాయణపురం: తమ సమస్యలు పరిష్కరించాలని తపాలా ఉద్యోగులు బుధవారం సంస్థాన్ నారాయణపురంలో చేపట్టిన సమ్మెకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు వీరమళ్ల భానుమతి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామస్వామి, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల రూపకర్త కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్


కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి

మోత్కూరు: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సహకార సంఘాల వ్యవస్థ రూపకర్త అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పనకబండ చౌరస్తా వద్ద పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని బుధవారం ఆయన ఆవిష్కరించారు. లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఆత్మహత్యలకు పాల్పడిన జోగు భాస్కర్, మహేశ్వరం సోమయ్యల కుటుంబాలకు రూ.1.50లక్షల చొప్పున మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ దాతలు కూరపాటి రాములుజయమ్మ దంపతులను అభినందించి వారిని సన్మానించారు. కార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, అఖిల భారత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, పద్మశాలీ ప్రొబెషనల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం శాంతికుమార్, చేనేత విభాగం రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ వెంకటేషం, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, ఎంపీపీ కల్పన లక్ష్మీనర్సింహారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శారద, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, విగ్రహ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.

**అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే..**

అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా నాలుగు క్రీడా ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 5,860 మందికి, మండలంలో 5,895 మందికి బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ గోరుపల్లి శారద, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, మండల ప్రత్యేక అధికారి యాదయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఎంపీఓ రవూఫ్‌అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

**సీసీ రోడ్లు, ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులు ప్రారంభం**

మోత్కూరు మండలంలోని పాడిచేడు గ్రామంలో సీసీ రోడ్లు, ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా ఆరోగ్య ఉప కేంద్రం, కురుమ సంఘం, వడ్డెర సంఘం, కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయం చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పీటీసీ సభ్యురాలు గోరుపల్లి శారద, సర్పంచ్ పేలపూడి మధు, ఎంపీటీసీ సభ్యురాలు దీటి సంధ్యా రాణి పాల్గొన్నారు.

## శ్రమించారు.. సాధించారు

- వెల్లంకిలో ఏడుగురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు, ఒక యువతి మొదటి ప్రయత్నంలోనే పోలీసు ఉద్యోగాలు సాధించారు. గ్రామానికి చెందిన ఆవనగంటి మల్లేష్, ఆవనగంటి నవీన్, ఆవనగంటి శివ, పోచబోయిన సాయి టీఎస్ఎస్‌పీ లో ఆవనగంటి కృష్ణ ఫైర్ విభాగంలో, ఇడెం మణిరాజ్, పర్నె చైతన్యారెడ్డి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఉద్యోగాలు సాధించిన యువకులంతా పేద కుటుంబాలకు చెందిన వారే.

**లక్ష్మీదేవికాల్వలో నలుగురికి..**

అడ్డగూడూరు: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఒకే గ్రామానికి చెందిన నలుగురు ఎంపికయ్యారు. మండల పరిధిలో లక్ష్మీదేకాల్వ గ్రామానికి చెందిన బొమ్మగాని వీరస్వామి హేమలత కుమార్తె భవాని, బొమ్మగాని లింగయ్య ఎల్లమ్మల కుమారుడు బొమ్మగాని నిరంజన్, నల్లమాద దేవయ్య, ఎల్లమ్మల పెద్దకుమారుడు వీరేష్, చిన్నకుమారుడు సంతు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం

భువనగిరిటౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ ఆధ్వర్యంలో భువనగిరి బస్టాండ్‌లో మహిళలకు గ్యారెంటీ హామీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జ్యోతిష్, యూత్ కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎలిమినేటి సురేష్, యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి చేగూరి బాలు, వనగంటి వెంకటేష్, నాయకులు నారగోని సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# చట్టసభల్లో ముదిరాజ్‌లకు సీట్లు కేటాయించాలి


ఐక్యతను చాటుతున్న నాయకులు

భువనగిరిటౌన్: రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో పార్టీ పదవుల్లో సీట్లు కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం భువనగిరిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ హక్కుల కోసం ఈనెల 15న జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో ముదిరాజ్‌లతో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ పాల్గొన్నారు.

## అసత్య ప్రచారం మానుకోవాలి

ఆలేరురూరల్: నార్ముల్ మదర్ డెయిరీపై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని పాల సంఘం చైర్మన్లు రంగయ్య, సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక పాల సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మదర్ డెయిరీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గొంగిడి సునీత, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛ భారత్

భువనగిరి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో స్థానిక జీనియస్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. అంతకుముందు అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్, ఏఓ రవికుమార్, ఉపాధ్యాయులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

- **యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సురేష్**

మోత్కూరు: యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మోత్కూరు పట్టణానికి చెందిన మందుల సురేష్ నియామకమయ్యారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు నరేష్ నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని సురేష్ బుధవారం తెలిపారు.

- **మెస్‌చార్జీలు అమలు చేయాలి**

చౌటుప్పల్: గురుకుల విద్యాలయాల విద్యార్థులకు సీఎం ప్రకటించిన నూతన మెస్ చార్జీలు అమలు చేయాలని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ చింతల సాయిలు కోరారు. ఈ మేరకు తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ రమణకు మార్‌కు బుధవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

- **రైతుల తీర్మానం**

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని ఆరెగూడెంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో వీటిని అటవీ ప్రాంతానికి తరలించేందుకు బుధవారం గ్రామస్తులు సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేశారు. రైతులు ఐదు ఎకరాల పైబడిన వారు రూ.3వేలు, 10 ఎకరాల పైబడిన వారు రూ.5 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశంలో నాగార్జునరెడ్డి, సంజీవ రెడ్డి, లింగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీను, గంగయ్య, నరసింహ, మల్లేష్ పాల్గొన్నారు.

- **కరపత్రాల ఆవిష్కరణ**

మోత్కూరు: మోత్కూరు పట్టణ కేంద్రంలో 11, 12వ తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. ఈమేరకు బుధవారం మోత్కూరులోని అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాల ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు, అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్ర అనిల్‌కుమార్, రాచకొండ రాములమ్మ, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు పాల్గొన్నారు.

- **బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం**

వలిగొండ: మండలంలోని నాగారంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన బండ అంజయ్య. జంగమ్మల కుటుంబసభ్యులను బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. వారికి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన తుర్కపెల్లి సురేష్ అనారోగ్యంతో మృతిచెందగా.. బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థికసాయం చేశారు. మండలంలోని పహిల్వాన్‌పురానికి చెందిన దుబ్బ నాగార్జున కుమారుడు అరుణ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి సంగారెడ్డి సౌజన్యంతో వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

- **గుళ్లపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..**

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన మద్దెల మల్లేష్, నల్ల శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందారు. బాధిత కుటుంబాలకు గుళ్లపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గుళ్లపల్లి వెంకటేష్ బుధవారం రూ.5,116 చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

- **మహాసభలను విజయవంతం చేయాలి**

అడ్డగూడూరు: డీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైలారం సత్తయ్య కోరారు. బుధవారం అడ్డగూడూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి డీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఆహ్వానిస్తూ వాల్‌పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పాన్నాల సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు, మండల అధ్యక్షుడు ఉప్పు నరేందర్, సిద్దుల నిరంజన్, సింహాద్రి పాల్గొన్నారు.

- **నేడు బంద్‌కు పిలుపు**

ఆలేరురూరల్: ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ డివిజన్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ వీరేశం, చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, రాచకొండ జనార్దన్, తుంగ కుమార్, కల్లెపు అడివయ్య పాల్గొన్నారు.

- **చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి**

బొమ్మలరామారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి గురువారం చేపట్టే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. బుధవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

- **కాంగ్రెస్‌లో చేరిక**

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో వివిధ పార్టీలకు చెందిన 70 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, బద్దం సంజీవ రెడ్డి, పల్లెర్ల సుధాకర్, సత్తిరెడ్డి తదితరులున్నారు.

- **కాంగ్రెస్‌లో చేరిన రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్**

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నర్సింహులు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

- **సైకిళ్ల పంపిణీ**

భువనగిరిరూరల్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రాయగిరి ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుగురు బాలికలకు రూ.30 వేల విలువగల సైకిళ్లను వివేరా హోటల్స్ అధినేత, మాజీ అధ్యక్షుడు సద్ది వెంకట్ రెడ్డి సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు పకీరు కొండల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

అడ్డగూడూరు: అంగన్‌వాడీలు చలో అసెంబ్లీ చేపట్టిన నేపథ్యంలో అడ్డగూడూరు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలను పోలీసులు బుధవారం ఉదయం 6గంటలకే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. సీపీఎం మండల కార్యదర్శి బుర్ర అనిల్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం మండల అధ్యక్షురాలు సోమ నాగేశ్వరి, నిర్మల, శిరీష, మల్లమ్మ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కిట్ల అందజేత

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

రామన్నపేట: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు తీసుకుంటున్నట్లు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్ ముత్యాల సుజాత, ఎంపీటీసీ పూస బాలమణి తెలిపారు. బుధవారం నీర్నెముల, ఇంద్రపాలనగరం గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేష్, నాయకులు పాల్గొన్నారు.